తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
07 జూన్ 2026
పేజీలు : 8
Follow :




జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు. నామమాత్రంగా తనిఖీ చేస్తూ వదిలేస్తున్నారు. గుర్తింపు లేని పాఠశాలలపైనా చర్యలు చేపట్టడం లేదు. కొన్ని పాఠశాలలకు నోటీసులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు.






# బడి దడ

## పెరిగిన ప్రైవేటు పాఠశాలల ఫీజులు

- అదే స్థాయిలో నోటుబుక్కుల ధరలు
- మధ్య తరగతి కుటుంబాలపై భారం
- కార్పొరేట్ తరహాలో ప్రైవేట్ విద్య

వార్తా మెయిన్ పేజీలో

## యూరియా కొనే రైతులకు ఇతర ఉత్పత్తులు కొనాలని ఒత్తిడి చేయవద్దు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 06: జనంసాక్షి**

జిల్లాలోని ఎరువుల దుకాణాలు, వివిధ సంస్థల ద్వారా యూరియా, ఇతర ఎరువులు కొనే రైతులకు వారి అంగీకారం లేకుండా వేరే ఏ రకమైన ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయకూడదని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో సూచించారు. యూరియా ఎరువులు కొనుగోలు చేసేందుకు వచ్చే పలువురు రైతులకు నానో యూరియా కొనుగోలు చేయాలని కొంతమంది ఎరువుల దుకాణాదారులు, వివిధ సంస్థల వారు ఒత్తిడి చేస్తున్నట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందని అన్నారు. ఇలా యూరియా ఎరువులతో ముడిపెడుతూ ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని రైతులను బలవంతం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు.రైతులు కోరిన ఎరువులను మాత్రమే వారికి అందించాలని సూచించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తూ రైతులను ఎవరైనా ఒత్తిడి చేస్తే తగు చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు.



## తడి చెత్త పొడి చెత్త సీజనల్ వ్యాధులు పూడికతీతపై అవగాహన సదస్సు

### - సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి - కమిషనర్ తిప్పరాజు రమేష్

**సుల్తానాబాద్,జూన్ 06(జనంసాక్షి) :**

వర్షాకాలం దృష్ట్యా, సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతిప్రాణాలిక,లో భాగంగా 9,10,11 12 వ వార్డుల వార్డు సభ,శనివారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ప్రస్తుత వర్షా కాలం దృష్ట్యా నాలాల పూడిక తీత,తడి చెత్త ,పొడి చెత్త,హానికరమైన చెత్తపై అవగాహన కల్పించడం, ఇంకుడు గుంతల ఆవశ్యకత, సీజనల్ వ్యాదులపై అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు, త్రాగునీటి పరీక్షల నిర్వహణ, వనమహోత్సవం ద్వారా మొక్కలు నాటుట, ఇతరాత్ర విషయములపై చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పలు వార్డులలో చేపట్టబోవు అభివృద్ధి పనుల వివరాలు వివరించడం జరిగినది,ఓటర్ల సవరణ జరుగుచున్నశీదున తమ తమ ఓట్ల మ్యాపింగ్ చేసుకొనవలసినదిగా తహశీల్దార్ ఎండి బసీరుద్దీన్ ప్రజలకు సూచించారు.అంతేకాకుండా విద్యుత్ అధికారులు పోల్ షిఫ్టింగ్ వివరములు ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్ లూస్ లైన్ల తొలగింపు తదితర అంశములపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధా కృష్ణ ,వైస్ ఛైర్పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తహశీల్దార్ ఎండి బసిరుద్దిన్ కౌన్సిలర్లు తొర్రికొండ ప్రభాకర్,ఊట్ల వరప్రదీప్,కల్వల శంకరమ్మ ,బాకం సాయికిరణ్,గాజుల రాజమల్లు,గాదాసు మంజుల రవీందర్,అమిరిశెట్టి శ్రావణి.మెడికల్,పోలీసు, ఎలక్ట్రిసిటీ, మెప్మా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా బీజేపీ కార్యదర్శి గా సుధవేణి మహేష్ గౌడ్..



**కోరుట్ల జగిత్యాల జిల్లా జూన్ 06(జనంసాక్షి):**

ఇందూరు పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఆదేశానుసారం జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావు , రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ తో కలిసి సీనియర్ నాయకులు సుధవేణి మహేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి గా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ సుధవేణి మహేష్ జిల్లాలో బీజేపీ పార్టీ ని మరింత పటిష్టంగా ముందుకు తెసుకెళ్లాలని కోరారు. ఈ సందర్బంగా సుధవేణి మహేష్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్న సహకరించిన జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావు రాష్ట్ర ఓబీసీ నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ వెన్నంటే ఉన్న పట్టణ బీజేపీ,బీజేవైయమ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్, గిన్నెల శ్రీకాంత్, రాగంశెట్టి సాయి, అందుర్తి రమేష్, నారవేణి విజయ్, బల్క ప్రేమ్ సాగర్, మండల నాయకులు అంబల్ల సుదర్శన్,సంకు నరేందర్, బొలిశెట్టి రాజేందర్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

### ○ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతానికి అందరూ సహకరించాలి ○కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (జనంసాక్షి)**

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 40వ వార్డులో శనివారం వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వార్డు సభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ప్రజల భాగస్వామ్యం తోనే పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు? 2026, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రతి కుటుంబం చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించాలని సూచించారు. జల్ సంచయ్ ? జల్ భాగీధారి" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్‌ను పొదుపుగా , సురక్షితంగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లా పోలీసు అధికారులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీ వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) ఎన్.వై. గిరి, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, తహసీల్దార్ హిమబిందు, పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## నూతన పైప్ లైన్ పనుల్లో వేగం పెంచాలి

### మంచి నీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 06: జనంసాక్షి**

ఇందూరు: మిర్చి కాంపౌండ్ కి వెళ్లే దారిలో నూతనంగా వేస్తున్న మంచినీటి పైప్ లైన్ పనుల్లో వేగం పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. శనివారం నగరంలోని మార్వాడి గల్లీ మిర్చి కాంపౌండ్ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచినీటి పైప్ లైన్ లీకేజీ కావడంతో మురికి నీరు చేరి కలుషితం అవుతున్నాయన్నారు దీంతో నూతన పైప్ లైన్ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా ఉన్న పైప్ లైన్ శిథిలావస్థకు చేరడంతో దెబ్బతిన్నాయన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న నూతన పైప్ లైన్ పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, నాయకులు పవన్ ముందడ తదితరులు ఉన్నారు.



## హసకొత్తూరు లో గ్రామ సభ

కమ్మర్పల్లి జూన్ 06(జనంసాక్షి)

మండలంలోని హస కొత్తూరు గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి అధ్యక్షతన శనివారం రోజున గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలైన మహిళలకు ఉచిత బస్,ప్రతి ఇంటికి ఉచిత కరెంటు, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మరియు సన్నం వడ్లకు బోనస్ లాంటి కార్యక్రమలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు.అలాగే ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సభ ప్రత్యేక అధికారి తహసిల్దార్ నరేష్ ఎస్సై సతీష్ ,ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్, పంచాయితీ కార్యదర్శి నర్సయ్య హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అరుణశ్రీ, హెల్త్ డిపార్ట్మెంట్ పవన్ కుమార్, మంజులరాణి, శ్రీకాంత్,వార్డ్ సభ్యులు కుందేటి శ్రీనివాస్, కనక నరసయ్య,రాదారపు గంగాధర్, జుంబరత్ అశోక్, కల్లెడ రాణి, పసుల గంగు, కల్లెడ కాశవ్వ, సుజాత, మమత,అంగన్వాడి,ఆశలు,విఓఏ లు ,మహిళ సంగ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు చిటికేసి గంగాధర్ ,లక్మ నాగేశ్వర్,మాండపల్లి మహేందర్, గోపిడి రాజేశ్వర్, జంగం మహేశ్వర్,ఉట్నూర్ నరేష్,దాష రాజేశ్వర్,పడాల మల్లేష్ ,పాలేపు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పదో తరగతి విద్యార్థి మృతి..

**గోదావరిఖని, జనంసాక్షి :**



పట్టణంలోని సింగరేణి బి గెస్ట్ హౌస్ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి దుర్మరణం చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, గాంధీనగర్‌కు చెందిన జంగ సాకేత్ (17) ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణుడయ్యాడు. ప్రస్తుతం వేసవి సెలవుల కారణంగా ఇంటి వద్దే ఉంటున్నాడు.శుక్రవారం అర్ధరాత్రి అనంతరం స్నేహితులతో బయటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి మోటార్ సైకిల్‌పై గంగానగర్ వైపు బయలుదేరాడు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో సింగరేణి బి గెస్ట్ హౌస్ వద్దకు చేరుకున్న సమయంలో రోడ్డుపై నిలిపి ఉంచిన డీసీఎం వ్యాన్‌ను గమనించలేక వెనుక భాగాన్ని ఢీకొన్నాడు. స్థానికుల సమాచారం మేరకు, ఆ వాహనాన్ని ఎలాంటి హెచ్చరిక సూచనలు లేదా ఇండికేటర్లు లేకుండా రోడ్డుపై నిలిపి ఉంచినట్లు తెలుస్తోంది.ప్రమాదంలో సాకేత్ తీవ్రంగా గాయపడి అధిక రక్తస్రావానికి గురయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నాలు చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.మృతుడి తండ్రి జంగ బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, డీసీఎం వ్యాన్ రోడ్డుపై నిలిపిన పరిస్థితులపై విచారణ కొనసాగుతున్నట్లు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. ఇంద్రసేన రెడ్డి తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు జాప్యంపై భగ్గుమన్న బి.ఆర్.ఎస్

### మండల తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

భిక్కనూరు జూన్ 06 (జనంసాక్షి):



భిక్కనూరు మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలులో జరుగుతున్న తీవ్రజాప్యాన్ని నిరసిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు శనివారం మండల రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించారు, సకాలంలో కొనుగోలు చేయక రైతులకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారని, ప్రభుత్వం కంటి తుడుపు చర్యలతో కాలయాపన చేస్తుందని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈసందర్భంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ సునీత దేవి వచ్చి సమాధానం ఇచ్చినప్పటికీ,ఇప్పటివరకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వారి ధాన్యం కొనుగోళ్లపై పూర్తి నివేదిక ఇవ్వాలని తాసిల్దార్ ను నివేదిక అడిగారు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ గారితో గాని ఉన్నతాధికారులతో మాట్లాడేవరకు ఇక్కడ నుండి కదిలేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.×జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్,వి.గిరి ఫోన్లో సంభాషణ× :తాసిల్దార్ ఫోన్లో మాట్లాడి పార్టీ మండల సీనియర్ నాయకులు అందే మహేందర్ రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్.వి.గిరితో ఫోన్లో మాట్లాడుతూ భిక్కనూరు మండల కేంద్రంతో పాటు బస్వాపూర్, పెద్ద మల్లారెడ్డి, కాచాపూర్,రామేశ్వర పల్లి, అంతం పల్లి, తిప్పాపూర్ సొసైటీ పరిధిలో ఉన్నటువంటి వరి ధాన్యం గురువారం భారీ వర్షానికి తడిసి ముద్దయినది, కొనుగోలు చేయాల్సిన పూర్తి వరిధాన్యం ఒకగింజ మిగలకుండా రెండు రోజులలో కొనుగోలు చేసి రోడ్లపై ఉన్న ధాన్యాన్ని పూర్తిగా తరలించాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో మూడవరోజు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడం జరుగుతుందని అధికారులకు తెలియజేశారు.అనంతరం తాసిల్దార్ సునీత దేవికి మెమోరండం సమర్పించారు. ఈసందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తునికి వేణు,బోండ్ల రాంచంద్రం,మండల యూత్ అధ్యక్షుడు బుర్రి రంజిత్, మద్దిస్వామి,వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి,సరస్వతి ప్రభాకర్,మాజీ సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి,నల్లతిరుపతిరెడ్డి, జిల్లెల రవీందర్ రెడ్డి,తక్కల మధు,బసవయ్య, ముచ్చర్ల రాజిరెడ్డి, అంబల్ల మల్లేశం, కనకరాజు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గాంధారి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..

**జనం సాక్షి జూన్ 6 గాంధారి**

గాంధారి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కమిటీ ఆధ్వర్యంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా కమ్మరి సురేష్, ఉపాధ్యక్షులుగా వడ్ల నారాయణ, వడ్ల వెంకటేశం, వడ్ల రమేష్, వడ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ఆవుసుల శ్రీకాంత్, కార్యదర్శులుగా కమ్మరి సాయిలు, వడ్ల చిన్న విట్టల్, వడ్ల హన్మాండ్లు, కోశాధికారిగా వడ్ల చందు ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్ల భీమయ్య మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులందరూ ఐక్యంగా ఉండి మన హక్కులను కాపాడుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక్కరికి జైలు శిక్ష

### బి శ్రీనివాస్.పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ

పెద్దపల్లి,జూన్ 06 **(జనంసాక్షి) :**



మద్యం తాగి ఆ మత్తులో వాహనాన్ని రోడ్డుపై అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ పోయే మందు బాబులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కితే జైలుకెళ్లడం ఖాయమే.మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్లపై తిరిగి ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠినశిక్షలను విధిస్తున్నారు.పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 19 మందిని శనివారం స్థానిక కోర్టులో హాజరుపర్చాగా విచారణ జరిపిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. మంజుల బుద్దుల మధుకర్ గ్రామం రాసుల పల్లి, ఆదిలాబాద్, జిల్లాకు చెందిన వ్యక్తికి 04 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ తెలిపారు.మిగతా 18 మందికి రూ.19500/- లు జరిమానా విధించినట్లు తీర్పులో పేర్కొన్నారని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి శ్రీనివాస్ వివరించారు.

## స్వచ్ఛ ఆటో లోనే చెత్తను వేయాలి

**చొప్పదండి, జూన్ 6 (జనం సాక్షి):** చొప్పదండి పట్టణంలోని ప్రజలు స్వచ్ఛ ఆటో లోనే చెత్తను వేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్డూరు సరిత-శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 7 ,8 ,9, 10 వార్డులలో కౌన్సిలర్లు కొత్త సుమలత -గంగారెడ్డి ,రాజన్నల రాజు ,గుర్రం రాజేందర్రెడ్డి ,గుర్రం సుజిత్ రెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక వార్డు సబల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంట్లో నాలుగు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆ డబ్బలలో తడి చెత్త, పొడి చెత్త ,సానిటరీ చెత్త, ప్రమాదకరమైన చెత్త వేసి ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటో లకు మాత్రమే ఇవ్వాలని, ఎవరూ కూడా చెత్తను డ్రైనేజీలలో కానీ, బహిరంగ ప్రదేశాల్లో గాని వేయరాదని ఇలా చేస్తే జరిమానా విధించబడునని



సూచించారు .భూగర్భ జలాలను పెంచుకోవడం కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్ రెడ్డి, ఏవో రమ్య జోష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస- గంగయ్య, నాయకులు పురపాలక సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# బాల పంచాయితీ ( పిల్లల పార్లమెంట్ ) కార్యక్రమం నిర్వహణ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 06: జనంసాక్షి** నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్గాం (పి) గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ యందు నిర్వహించిన బాల పంచాయతీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత చిన్నప్పటినుండే నాయకత్వ లక్షణాలు తప్పనిసరిగా అలవర్చుకోవాలని తెలియజేశారు. నాయకత్వ లక్షణాలు ఎప్పుడు విద్యార్థులకు అబ్బుతాయో అప్పుడే వారి ఎదుగుదల మరియు అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ బాల పంచాయితీ అనేది ఒక గ్రామంలోని పిల్లలు క్రమం తప్పకుండా కలిసి తమ జీవితాలను ప్రభావితం చేసే సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి సమిష్టిగా చర్యలు తీసుకునే ఒక వేదిక లాంటిది , ఇది పిల్లల పార్లమెంట్ల పనిచేస్తుంది , దీని ద్వారా పిల్లలు బాధ్యత సహకారము మరియు నాయకత్వ లక్షణాలు నేర్చుకుంటారు. ప్రతి పిల్లవాడు పాఠశాలకు వెళ్లే



ప్రతి పిల్లవాడు సురక్షితంగా భావించే ప్రతి పిల్లవాడి మాట నిలబడే గ్రామాన్ని ఊహించండి అలాంటి గ్రామం ఒక కల కాదు పిల్లలను వారి జీవితాలకు సంబంధించిన నిర్ణయాలలో భాగస్వాములను చేసినప్పుడు అది సాధ్యమవుతుంది బాల పంచాయితీ అనగా పిల్లల పార్లమెంటు లాంటి అవకాశాన్ని కల్పిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, టౌన్ ఫోర్ ఎస్ ఓ సతీష్ కుమార్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అమ్మాజీ కార్పొరేటర్ యాదాల నరేష్, డి సి పి ఓ చైతన్య, ఏ హెచ్ టి యు సి ఐ సాయినాథ్, ఏ హెచ్ టి యు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

**కథలాపూర్, జూన్ 6(జనంసాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రంలోని సమగ్ర శిశు అభివృద్ధి పథకంలో భాగంగా శనివారం రోజు కథలాపూర్ గ్రామపంచాయతీలో అంగన్వాడి, ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ న్యావనంది శేఖర్, ఉపసర్పంచ్ చెట్ పల్లి ప్రసాద్, వార్డ్ సభ్యులు దేవేందర్, శ్రీకాంత్, గంగారెడ్డి,రాజా శేఖర్,వైష్ణవి,వాణి, అంగన్వాడి సూపర్వైజర్ హైమది బేగం,అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్కొన్నారు.

## హన్మాజీపల్లి లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**గన్నేరువరం, జూన్ 06 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలోని హన్మాజీపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్పంచ్ నందికొండ అనంతం అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సరస్వతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని,సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటిని ఇంకుడు గుంతలు ,పంట కుంటలు ద్వారా ఒడిసి పట్టాలని,వన మహోత్సవం లో ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటాలని,సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను బ్యాన్ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు..సర్పంచ్ అనంతం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని,ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్, హౌసింగ్ ఏఈఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

**మంథని, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రజల కోసం నాగులమ్మ దేవాలయం వద్ద, అలాగే 7, 8, 9వ వార్డుల ప్రజల కోసం రావుల చెరువు కట్ట హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో వార్డు సభలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త చెత్తను నాలుగు వర్గాలుగా వేరు చేసి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భవిష్యత్‌లో సురక్షితమైన పర్యావరణం కోసం మొక్కల పెంపకం, త్రాగునీటి నిర్వహణ, రోడ్లు, వీధి దీపాల సంరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, ఎల్లేంకి వంశీధర్, మంథని తహశీల్దార్ అరిఫొద్దిన్, ఎంఎల్‌హెచ్‌పి శంకరమ్మ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### - బి.ఎన్ రావు పౌండేషన్,చైర్మన్ బి.ఎన్‌రావు

**రామడుగు(జనంసాక్షి):**



రామడుగు మండలం చుట్టుపక్కల గ్రామాల పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బి.ఎన్ రావు పౌండేషన్ ప్రత్యేక ప్రయత్నం ప్రారంభించింది. పౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ బి. ఎన్‌రావు రామడుగు మండలంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రం ద్వారా పేద మహిళలు ఉపాధి సాధించడమే కాక, తమ వ్యక్తిగత, సామాజిక,ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదం అవుతుందని తెలిపారు. అంతేకాక, మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని, సమాజంలో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎ సి ట్రైనింగ్ టీచర్ త్రీవెని, అరేపల్లి వినోద్, మండల స్థాయి మాజీ సర్పంచ్ ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు రేకొండ విద్యార్థి కండే సహస్ర ఎంపిక..

**చిగురుమామిడి జూన్ 06(జనంసాక్షి):**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం జెడ్ పిహెచ్ఎస్ రేకొండ ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదోవ తరగతి విద్యార్థిని కండె సహస్ర ఎన్ ఎం ఎం ఎస్ నేషనల్ మిన్స్ కం, మెరిట్ స్కాలర్ షిప్ కు ఎప్పిక అయినట్లు రేకొండ ప్రధానోపాధ్యాయు రాలు విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఇలాంటి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ఆమె తెలిపారు. స్కాలర్ శిప్ పరీక్ష ఫలితాలలో విజయం సాధించిన ప్రతి విద్యార్థికి తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వరకు ప్రతి సంవత్సరం 12,000రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలకు 48వేల రూపాయలు పొందడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కండే సహస్ర అనే విద్యార్థినిని,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థిని,విద్యార్థులు,గ్రామస్తులు, అభినందించారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ ఆరో వార్డు లోని సమస్యలు తీర్చండి

### చైర్మన్ కు వినతిపత్రం అందించిన ఏ ఐ ఎఫ్ బి యూత్ కన్వీనర్ గూడెపు వంశీకృష్ణ.

**జమ్మికుంట, జూన్ 6 (జనంసాక్షి):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో నిర్వహించిన పట్టణ ప్రగతి, ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ కి స్థానిక కాలనీ వాసి న్యాయవాది,ఏ ఐ ఎఫ్ బి పార్టీ యూత్ కన్వీనర్ గూడెపు వంశీకృష్ణ పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగారానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని హౌసింగ్ బోర్డ్ లోని వరద కాలువ ప్రధాన కూడళ్ల వద్ద జాలి గ్రిల్స్ ను ఏర్పాటు చేసినట్లయితే ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు వరద నీటిని ఆపకుండా ఒక కాడ నిలిచిపోతాయని వాటిపై తగు చర్యలు తీసుకోవాలని విన్నవించామన్నారు. అలాగే నూతనంగా కాలనీలో నిర్మించిన యోగ పార్క్ ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, దానికి అనుకొని ఉన్న చేతిపంపును పునరుద్ధరించాలని,ఆరో వార్డులో గల ఓపెన్ జిమ్ ను వెంటనే 2020లో నిర్మించిన పార్కులోకి మార్చి ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించు కునేలా చూడాలని అన్నారు. ఓపెన్ జిమ్ ను అనుకొని ఉన్న చెత్తతో నిండిన ఖాళీ స్థలాన్ని వెంటనే శుభ్రం చేసి ప్రజాభిష్ఠం మేరకు వారి అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేయాలన్నారు. కాలనీలో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని విన్నవించామన్నారు. పై విషయాలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ కౌన్సిల్లో చర్చించి అనుకూల నిర్ణయం తీసుకుంటానని మాట ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలతా నరేష్ ఏ ఐ ఎఫ్ బిపార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జీయా ఉల్ అలీ, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్, బిజెపి పార్టీ కి చెందిన మహమ్మద్ నసిరుద్దీన్,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారుల ఎంపిక

**కరీంనగర్ టౌన్, జూన్ 6 ( జనంసాక్షి)**



కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా అండర్-9 చదరంగం పోటీల్లో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. బాలికల విభాగంలో ఎం. సాన్విత, జీ. తాన్వి, ఎన్. సాన్విత, ఎల్. అద్వైత, బాలుర విభాగంలో హీమాన్స్ రావు, కె. స్నితిక్ రెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, డైరెక్టర్ మరియు సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ అభినందిస్తూ రాష్ట్రస్థాయిలోనూ రాణించి జాతీయ స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ క్రీడాకారులు ఈ నెల 14 నుంచి 16 వరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో పాల్గొననున్నారు.

# మహిళా సాధికారతకు మరో ముందడుగు

## సిరికొండలో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

**సిరికొండ, జూన్ 6 (జనం సాక్షి):** మహిళల అభివృద్ధి, సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ సిరికొండ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని అంగడి బజారు ప్రాంతంలో చేపట్టనున్న ఈ భవన నిర్మాణ పనులను ఎంపీడీఓ కె.ఆర్. మనోహర్ రెడ్డి ప్రారంభించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళా సంఘ సభ్యులు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల పెంపు కోసం నిర్వహించే కార్యక్రమాలకు ప్రత్యేక భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనం నిర్మించడం ద్వారా సంఘ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు అవకాశం కలుగుతుందని గ్రామ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత లక్ష్యంగా ఈ భవనం నిర్మాణం చేపట్టడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి చరణ్, ఉపసర్పంచ్ గ్యామా శోభన్, వార్డ్ సభ్యులు



ఏపీఎం సువర్ణ, వీడీసీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామంలోని మహిళలకు శాశ్వత వేదికగా నిలవనుందని పలువురు అభిప్రాయపడ్డారు.



## అంగన్వాడీ టీచర్ గా 40 ఏళ్ల అంకితభావం

### అంగన్వాడీ టీచర్ బతుకమ్మ ను సత్కారించిన సర్పంచ్

**ముత్తారం జూన్ 06(జనంసాక్షి)** ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్‌గా ఎంతోమంది పిల్లలను తీర్చిదిద్ది,నిరంతర సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందిన అంగన్వాడీ టీచర్ బతుకమ్మను స్థానిక సర్పంచ్ బియ్యని శివకుమార్ గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నాలుగు దశాబ్దాల పాటు ఆమె చేసిన నిస్వార్థ సేవలు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు గర్వకారణంగా ఉంటుందని ఆమె శేష జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో, ప్రశాంతంగా గడపాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

### ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరి వేసుకుని

# వెల్డింగ్ కార్మికుడు మృతి

### తన వెల్డింగ్ షాప్ లోనే ఆత్మహత్య..



**చిగురుమామిడి జూన్ 06(జనంసాక్షి):** మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన సిలుమోజు విష్ణువర్ధన్ చారి(31) అనే యువకుడు తాను చేసే వెల్డింగ్ వర్క్ షాప్ లోనే శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు. మృతుడు విష్ణు గత కొన్ని సంవత్సరాలుగా సుందరగిరిలోని హెచ్ పి పెట్రోల్ పంపు ఎదురుగా అయ్యప్ప వెల్డింగ్, ఇంజనీరింగ్ వర్క్స్ షాప్ ను ప్రారంభించి నడిపిస్తున్నాడు. ఇటీవల షాపు నడవకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఏం చేయలేక అదే షాప్ లో రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి సోదరుడు సిలుమోజు రాజకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఇంకా వివాహం కాలేదని,గత పది సంవత్సరాల క్రితం తండ్రి చనిపోవడంతో వెల్డింగ్ షాప్ నిర్వహిస్తూ జీవిస్తున్నారు. వెల్డింగ్ వర్క్స్ లో సుందరగిరితోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుంచి మంచి పేరు సంపాదించుకున్న యువకుడు విష్ణు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు,స్నేహితులు, శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడి తల్లి రోదించిన తీరు పలువురుని కంటతడి పెట్టించింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి పోలీస్ లకు సమాచారం అందించడంతో హెడ్ కానిస్టేబుల్ అనసూయ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.




**జేఈఈ అడ్వాన్స్‌డ్ లో ప్రతిభ చాటిన సత్యశోధక్ పూర్వ విద్యార్థులు**

**విద్యార్థులను అభినదించిన ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.**

సిరికొండ జూన్ 6(జనంసాక్షి)

దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక ఐఐటి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలలో ఒకటైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ? 2026 ఫలితాలలో సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ర్యాంకులు సాధించడం పాఠశాలకు గర్వకారణమని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు గిరిజన (ఎస్టీ) విభాగంలో జి. శ్రీకాంత్ 797వ ర్యాంకు, డి. నీరజ్ రాథోడ్ 1958వ ర్యాంకు, వెనుకబడిన తరగతుల (బీసీ-ఎ) విభాగంలో కె. దామోదర్ 4005వ ర్యాంకు, జి. విక్రం 4913వ ర్యాంకు, సాధించి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. నలుగురు పూర్వ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం విశేషం. శనివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి అభినందించడమైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ కష్టపడి చదవడం, సరైన ప్రణాళికతో ముందుకు సాగడం మరియు ఉన్నత లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించడం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పిట్లం జూన్ 06(జనం సాక్షి)

పిట్లం మండల పరిధిలోని చిల్లర్గి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా మంజూరైన ప్రీ ప్రైమరీ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు తాత్కాలిక ప్రతిపాదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ తెలిపారు. దరఖాస్తులకు చివరి తేదీ 09 జూన్ 2026 ఆసక్తి కలవారు అర్హత కలిగిన ధ్రువ పత్రాలను జత చేసి మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేయాలని తెలిపారు ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్కు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత ను, ప్రాథమిక బాలవిద్య లేదా ప్రాథమిక బోధన (డి ఈ డి) సంబంధించిన అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆయా పోస్టులకు కనీస విద్యార్హత ఏడవ తరగతి పాసై ఉండాలని అదే గ్రామానికి చెందిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.

## జర్నలిస్టు మిత్రులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (జనంసాక్షి)

వర్షాకాలంలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు ఉపయోగపడేలా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు రెయిన్‌కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు, వర్షాలు, ఇతర ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలకు సమయానుకూలంగా సమాచారాన్ని చేరవేస్తూ జర్నలిస్టులు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో వార్తల సేకరణ కోసం క్షేత్రస్థాయిలో పర్యటించే మీడియా ప్రతినిధులకు రెయిన్‌కోట్లు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిపాలనకు మీడియా ఎల్లప్పుడూ సహకరిస్తోందని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గిరి, డీపీఆర్వో తిరుమల, డీపీవో మురళి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రింట్ అండ్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సమాచార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ ప్రతిభా పురస్కారాల వేడుకలో మునిసిపల్ చైర్‌పర్సన్

### ముదిరాజ్ ప్రతిభా పురస్కారాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముదిరాజ్

కామారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (జనంసాక్షి)



మన కామారెడ్డి విద్యానగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్ హాల్‌లో, “ముదిరాజ్ ప్రతిభా పురస్కారాలు-2026” వేడుకను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం మన అందరికీ ఎంతో గర్వకారణం. ముందుగా, ఇటీవల విడుదలైన 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ఉత్తమ ఫలితాలు సాధించిన మన ముదిరాజ్ ముద్దు బిడ్డలందరికీ నా తరపున, మన సమాజం తరపున హృదయపూర్వక అభినందనలు!ముఖ్య అతిథులకు వందనాలు అలాగే ఈ అద్భుతమైన కార్యక్రమానికి ఆహ్వానం పలికి, మన పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ (కామారెడ్డి జిల్లా) శ్రీ పున్న రాజేశ్వర్ ముదిరాజ్ గారికి మరియు కమిటీ సభ్యులందరికీ నా కృతజ్ఞతలు. ప్రియమైన విద్యార్థులారా! మీ కష్టానికి, క్రమశిక్షణకు దక్కిన ప్రతిఫలమే ఈరోజు మీరు అందుకోబోయే ఈ ప్రతిభా పురస్కారం. విద్యా రంగంలో మీరు సాధించిన ఈ విజయం కేవలం ఆరంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, మన ముదిరాజ్ సమాజానికి మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను.”చదువే మనకు నిజమైన ఆస్తి. ఆ చదువుతోనే మన సమాజం మరింత ముందుకు వెళ్తుంది.”ఈ కార్యక్రమం కేవలం అవార్డులు ఇవ్వడానికే కాదు, చదువుకుంటున్న మిగతా విద్యార్థులలో కూడా ఒక కొత్త స్ఫూర్తిని, పట్టుదలను నింపడానికి ఎంతగానో తోడ్పడుతుంది. మరొక్కసారి విజయం సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతూ, ఈ కార్యక్రమంలో కాళ్ళ గంగరాజు,కౌన్సిలర్లు కాళ్ళ గణేష్, బాను, అరవింద్, నందరమేష్, బిక్షపతి, నీలా నాగరాజు,లింబాద్రి, పరమేశ్వర్ బర్ల స్వామి, బట్టు నర్సింలు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొనడం జరిగింది.

# తడి, పొడి చెత్తను వేరు చేయండి..

## పట్టణ పరిశుభ్రతకు సహకరించండి..

### అర్హులైన ప్రతి ఆడపడుచుకూ ఇందిరమ్మ చీరలు:మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 6 (జనంసాక్షి) వేములవాడ మున్సిపల్ పరిధిలోని ? గృహాల యజమానురాన్లు తడి, పొడి చెత్తను వేరు చేయలని,పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని, అర్హులైన ప్రతి ఆడపడుచుకూ ఇందిరమ్మ చీరలు అందజేస్తామని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. శనివారము మున్సిపల్ పరిధిలోని 4,16,17, 18,19వ వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక వార్డు సభలను ఏర్పాటు చేశారు. ఈ సభలకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకే పాలనను అందించాలనే సత్సంకల్పంతో ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో పట్టణంలో సీజనల్ వ్యాధులు,డెంగ్యూ,మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు ప్రజలకు సుదీర్ఘమైన అవగాహన కల్పించమన్నారు.దోమల నివారణకు,

అంటువ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరలను ఇదే కార్యక్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.చైర్మన్ తెలిపారు.ఇంతకు ముందు కేవలం మహిళా సంఘంలో ఉన్న మహిళలకు మాత్రమే చీరలను పంపిణీ చేశారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ చీరలను అందజేస్తున్నామన్నారు.పట్టణ పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని ఇండ్ల నుంచి వచ్చే చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై, ఖాళీ స్థలాలలో,మురికి కాలువలలో వేయవద్దన్నారు.

ఇళ్లలోనే తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి, ప్రతిరోజూ ఉదయం వచ్చే మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకే అందించాలన్నారు.వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో త్వరలోనే ప్రత్యేక సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, డ్రైనేజీల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ వంటి చర్యలను చేపడతామన్నారు.ఈ సమావేశాల్లో స్థానిక కౌన్సిలర్లు, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్, పాల్గొని శాంతిభద్రతలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ క్షేత్రస్థాయి సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు,మహిళలు పాల్గొన్నారు.



### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ

ముస్తాబాద్ జూన్ 6( జనం సాక్షి)

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లచ్చులు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని పరిశుద్ధ వాహనాలకు ఇవ్వాలని అన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభకు షాప్ లో సంబంధించిన అధికారులు హాజరయ్యారు. వర్షం కాల సన్నపడ్లు వేయాలి ప్రభుత్వానికి సహకరించాలి. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పరిశుద్ధం జల సంరక్షణ మహిళ రక్షణ బరస కేంద్రం ఈ తంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఫారుక్, ఎంఈఓ రాజిరెడ్డి, ఏవో అనూష, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్



ముస్తాబాద్ జూన్ 6 ( జనం సాక్షి) ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి నూతనంగా వచ్చిన గ్రామ కార్యదర్శి దేవరాజును సన్మానం చేసిన మాజీ ఎంపీపీ మాజీ అక్కరాజు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ , ఉపసర్పంచ్ కోలా కృష్ణ , వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద

### నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్ ను ప్రారంభించిన సీపీ

### ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ పంపిణీ చేసిన సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ బ్యూరో, జూన్ 06 (జనంసాక్షి) :**

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద శనివారం నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అదుపు చేయడానికి, నిరంతరం పర్యవేక్షించడానికి ఈ నూతన ఔట్ పోస్ట్ బూత్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాలని సూచించారు.

**సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ? కూలింగ్ గ్లాసెస్ పంపిణీ**

కార్యక్రమంలో భాగంగా, భానుడి భగభగలకు సైతం వెరవకుండా రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక కూలింగ్ గ్లాసెస్ (కళ్ళద్దాలను) సీపీ అందజేశారు. తీవ్రమైన ఎండల నుండి సిబ్బంది తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. విధి నిర్వహణతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





### ధర్మారంలో అగ్నివీర్ జవాన్ కి ఘన సన్మానం

పిట్లం జూన్ 06(జనం సాక్షి)

పిట్లం మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన హట్కరి శ్రీనాథ్ ఇటీవల అగ్నివీర్ కు ఎంపికయ్యాడు. శనివారం మాజీ సర్పంచ్ సరోజశివాజీ రావు శాలువా పూలమాలతో అగ్నివీర్ జవాన్ కి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ... ఒక వ్యవసాయ కుటుంబం నుండి జన్మించి ఇద్దరు అన్నదమ్ములు దేశ సేవలో పని చేయడంలో గ్రామానికే గర్వకారణం అని అన్నారు.హట్కరి నర్సింగ్ రావు అనూష భాయి గారి దంపతులకు ముగ్గురు సంతానం కలరు. అందులో మొదటి కుమారుడు హట్కరి సోమనాథ్ 2020 సంవత్సరంలో దేశ సేవలో ఉన్నాడు. అన్నస్ఫూర్తితోనే రెండవ కుమారుడు హట్కరి శ్రీనాథ్ కూడా ఇటీవల వెలువడిన అగ్నివీర్ ఫలితాల్లో భారత దేశ సైన్యంలో సేవ చేసే అవకాశం దక్కింది అని అన్నారు. తను సాధించిన విజయం గ్రామంలో ఇతర యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని వారు ఈ సందర్భంగా తెలిపారు. దేశ రక్షణ దళాల్లో ఉద్యోగాలు సాధించడం గౌరవప్రదమని ఇది తమ గ్రామానికి గర్వకారణమని అన్నారు. దేశ రక్షణలో భాగస్వామ్యం కానున్న అట్కరి శ్రీ నాథ్ కి సొసైటీ డైరెక్టర్ బాలాజీ రావు, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, మరియు గ్రామ ప్రజలు, యువకులు శుభాకాంక్షలు తెలిపారు.

### గ్రామాలలో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలు...



**ముత్తారం జూన్ 06(జనంసాక్షి)**

ముత్తారం మండలం లక్కారం, మచ్చుపేట, ఎ ా ు ద ్ ం బ ం డ ,పోతారం గ్రామాల్లో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయలలో శనివారం సర్పంచ్ లు లక్కారం అత్తే చంద్రమౌళి,చిలువేరీ జ్యోతి, బియ్యని శివకుమార్,ఊట్ల చరణ్ ల అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో మండల అభివృద్ధి అధికారి సురేష్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలు,అమలు విధానాలు, గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఘనద్రవ్య వ్యర్థాల నిర్వహణ,సంపూర్ణ పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, మురుగు కాలువల పూడికతీత, శిథిలావస్థలో ఉన్న భవనాల గుర్తింపు వంటి అంశాలను వివరించారు.అలాగే రాబోయే జనగణన-2027, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, పంట మార్పిడి విధానాలు,ఆధునిక వ్యవసాయ పద్ధతులు,పరిశుభ్రమైన తాగునీటి సరఫరా,క్లోరినేషన్,పైప్‌లైన్ లీకేజీల నివారణ చర్యలపై సంబంధిత అధికారులు ప్రజలకు సూచనలు చేశారు. ఉపాధి హామీ పథకం కింద 'జల సంరక్షణ ? మన సంరక్షణ' కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం అవసరాన్ని వివరించారు. వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్ నివారణ,రోడ్డు ప్రమాదాల నియంత్రణ, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం,బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు పెంపు, అల్పాహార భోజన పథకం అమలు, గృహాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు, ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత గృహప్రవేశాలు, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియల గురించి అధికారులు వివరించారు. ఈ ప్రత్యేక గ్రామసభల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే ఈ గ్రామసభల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్ ఏ ఎస్సై సుధాకర్, ఐ సి డి సి సూపర్వైజర్ తోపాటు వివిధ శాఖ అధికారులు తదితరులు .

# అంజన్న సేవలో మాజీ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



మల్యాల జూన్ 6 (జనంసాక్షి) ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు,అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము,ముఖ్య అర్చకులు జితేందర్, పవన్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించార. ఆలయ ఈవో అంజనారెడ్డి ఇంద్రకరణ్ రెడ్డిని శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని,రైతులు, యువత మరియు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,టెంపుల్ సుపేరెండేంట్ సునీల్,చంద్ర శేఖర్,అర్చకులు పాల్గొన్నారు.



## మానకొండూర్ ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం

**ఇల్లంతకుంట జూన్ 06(జనంసాక్షి )**

కరీంనగర్ లో శనివారం మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మెహన్ జన్మదిన వేడుకలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తృటిలో తప్పిన ప్రమాదం. వివరాల్లోకి వెళ్ళితే కెమిస్ట్రీ భవన్ రెండో అంతస్తు నుంచి లిఫ్టొకి కిందకు వస్తుండగా ఒక్కసారి లిఫ్ట్ గ్రౌండ్ ఫ్లోరుకు పడిపోవడంతో కలకాలం రేగింది. లిఫ్ట్ లో ఎమ్మెల్యేతో పాటు మరో ఆరుగురు ఉన్నారు. ఎవరికి గాయాలు కాకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

# బ్రాంజ్ మెడల్ సాధించిన మహిళా కానిస్టేబుల్..

**- శ్రీలతకు పోలీస్ కమిషనర్ ఘన సత్కారం..**



**గోదావరిఖని, జనంసాక్షి :**

3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు గౌరవం తీసుకువచ్చిన పెద్దపల్లి జోన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ శ్రీలతను ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఘనంగా సత్కరించారు. ఇటీవల హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో మే 23, 2026న నిర్వహించిన 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 35 నుంచి 45 సంవత్సరాల వయో విభాగంలో జరిగిన యోగా పోటీల్లో శ్రీలత ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆమెకు అభినందనలు తెలియ జేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి శాఖకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఏక్ పేడ్ మాకే నామ్ పర్ మోడీ నినాదంతో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

**ఇల్లంతకుంట జూన్ 06(జనంసాక్షి )**

ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ గ్రామంలో శనివారం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నినాదం ' ఏక్ పేడ్ మాకే నామ్ ఫర్' మేరకు ప్రతి బూతులో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా వెల్జిపూర్ గ్రామంలో బూతు నెంబర్ 294,295 లలో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ మండల కార్యవర్గ సభ్యులు ఓరెమ్ భార్గవ రెడ్డి, భూత్ అధ్యక్షులు బుట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన గ్రామ సర్పంచ్

**ముస్తాబాద్ జూన్ 6 (జనంసాక్షి)**

మస్తాబాద్ మండల ఎస్సై జి జ్యోతి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది తుర్కపల్లి గ్రామ సర్పంచ్ రోడ్డ భాగ్యమ్మ భాను , ఉప సర్పంచ్ గూడెపు వెంకటేష్, అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ అంకని అశోక్, కాంగ్రెస్ గ్రామ శాఖ జోగెల్లి నాగరాజు ,మాజీ సర్పంచ్ దుర్గాప్రసాద్ పద్మ మచ్చలింగం, శాలువతో ఘనంగా సన్మానించారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ కు మొదటిసారి మహిళ ఎస్సై రావడం మహిళ లోకానికి ఆనందదగ్గ విషయమని సర్పంచ్ భాగ్యమ్మ అన్నారు.




# కరీంనగర్ లయన్స్ నేత్ర వైద్యశాలకు మూడు అంతర్జాతీయ ఐఎస్ఓ ధృవపత్రాలు



కరీంనగర్ టౌన్, జూన్ 6: ( జనం సాక్షి) కరీంనగర్‌లోని రేకుర్తి ప్రాంతంలో ఉన్న లయన్స్ నేత్ర వైద్యశాల మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. నాణ్యమైన వైద్య సేవలు, పర్యావరణ పరిరక్షణ మరియు సమర్థవంతమైన ఇంధన నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఆసుపత్రికి మూడు అంతర్జాతీయ ఐఎస్ఓ ధృవపత్రాలు లభించాయి.

వైద్యశాల 9001:2015 (క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్), 14001:2015 (ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్),50001:2018 (ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ధృవపత్రాలను పొందడం ద్వారా తన సేవల ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ ఎం. ప్రకాష్ హోల్ల, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య చేతుల మీదుగా ఐఎస్ఓ ధృవపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ, నాణ్యమైన వైద్య సేవలను అందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, విద్యుత్ మరియు ఇతర ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగించడం తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సేవలను అందిస్తూ రోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడంలో ఈ ధృవపత్రాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. మూడు అంతర్జాతీయ ప్రమాణాల ధృవపత్రాలు ఒకేసారి లభించడం ఆసుపత్రి నిర్వహణ, వైద్యులు, సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన వైద్యులు, సిబ్బంది, దాతలు మరియు శ్రేయోభిలాషులను ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది. లయన్స్ నేత్ర వైద్యశాల సాధించిన ఈ ఘనత కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో మరింత నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించేందుకు కృషి కొనసాగిస్తామని యాజమాన్యం వెల్లడించింది.

# పర్యావరణ పరిరక్షణ,జీవ వైవిధ్య సంరక్షణ కోసం  పారుపల్లి చెరువు అభివృద్ధి

## చెరువును పరిశీలించిన అటవీ శాఖ అధికారులు

ముత్తారం జూన్ 06(జనంసాక్షి)

ప్రజా పాలన – ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం అటవీశాఖఅధికారి వినయ్ నాయక్ స్థానిక సర్పంచ్ చొప్పరి సంపత్ తో కలసి పారుపల్లి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ?ప్రగతి పాలన కార్యక్రమాల నిర్వహణలో చెరువుల అభివృద్ధి తోపాటు పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ,అటవీ అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు.అందేవిధంగా జిల్లాలోనే అతిపెద్ద చెరువుగా పేరుగాంచిన పారుపల్లి చెరువు ప్రతి సంవత్సరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వలస పక్షులకు ఆవాసంగా నిలిస్తూనే నెమళ్ళు, అడవి జంతువులు,అరుదైన పక్షి జాతులు ఈ ప్రాంతంలో విస్తారంగా కనిపించడం వల్ల అటవీ శాఖ ఈ ప్రాంతాన్ని కార్యక్రమం నిర్వహణకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. చెరువు అభివృద్ధి పరిచేందుకు అటవీ శాఖ ఉన్నత బాధికారుల ఆదేశాల మేరకు అటవీ సంరక్షణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ, వన్యప్రాణుల రక్షణ, పర్యావరణ పరిరక్షణపై అధికారులు వివరించారు.ఈ సందర్భంగా పరుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ మాట్లాడుతూ,పారుపల్లి చెరువు జిల్లాలోనే అతిపెద్ద చెరువుగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ చెరువులో అనేక రకాల పక్షి జాతులు, వలస పక్షులు, నెమళ్లు ఇతర వన్యప్రాణులు ఆశ్రయం పొందుతున్నాయని పేర్కొన్నారు. ప్రకృతి సంపదకు నిలయమైన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే జిల్లా ఖ్యాతి మరింత పెరుగుతుందని,స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని అన్నారు.అదేవిధంగా అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా గ్రామ ప్రజల సహకారంతో ప్రత్యేక చర్యలు చేపడతామని,అటవీ నిర్మూలన (డిఫారెస్టేషన్)ను అరికట్టేందుకు గ్రామస్తులు అటవీ శాఖతో కలిసి పనిచేస్తారని హామీ ఇచ్చారు.ప్రకృతి సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లు ? అడవులు ? వన్యప్రాణుల సంరక్షణ ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత హరితమయంగా తీర్చిదిద్దేందుకు అటవీ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. అటవీ సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు పరుపల్లి చెరువును రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే డిమాండ్ మరింత బలపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జె. తిరుపతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.కే. నహీదా పర్వీన్ (బేగంపేట), ఎస్.డి. రహమతుల్లా, ఎం. అమీర్?ద్దీన్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్. మేఘరాజ్, టి. రామ్‌సింగ్, ఎ. మాధురి, పి.రంజిత, బయాలజిస్ట్ చంద్రకాంత్, పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, పోతారం,పారుపల్లి ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఆంజనేయ స్వామి దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్

మల్యాల జూన్ 6 (జనం సాక్షి)

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు,అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు.ఆలయ స్థానాచారి కపిందర్,ఉప ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజల నిర్వహించి,శేషవస్త్రం, స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

**భక్తుల రద్దీ**

సుమారు 20 వేల మంది భక్తులు స్వామివారి దర్శనానికి విచ్చేసినట్లు అధికారులు తెలిపారు.స్వామివారి పర్వదినము శనివారం మరియు వేసవి సెలవులు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. తెల్లవారుజామున కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి వారిని కూడా దర్శించుకున్నారు.భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా ఏఈఓ హరిహర్నాథ్,సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్,టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్,శ్రీనివాస్,ఏఎస్ఐ రమణారెడ్డి పర్యవేక్షించారు.

# కొత్తపేటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ ?

## యువతకు శివాజీ ఆదర్శం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- ధర్మపురి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేయిస్తా
- కొత్తపేటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ



ఎండపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి :- జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప వీర యోధుడని, ఆయన జీవిత చరిత్ర యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని దేశభక్తి, ధైర్యసాహసాలతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని, విగ్రహ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ధర్మపురి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మేడారం రిజర్వాయర్ నుంచి కొత్తపేట వరకు 11 గ్రామాలకు ప్రయోజనం చేకూర్చే సాగునీటి పనులను త్వరలో పూర్తి చేయిస్తామని తెలిపారు. అలాగే ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాలకు సాగునీరు అందించే 11ఎల్ కాలువ పనులను కూడా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పత్తిపాక రిజర్వాయర్, అక్కపల్లి ఎత్తిపోతల పథకం, రోళ్లవాగు ప్రాజెక్టులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఇటీవల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కొత్తపేట గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సంగ రమేష్ యాదవ్, ఎండపల్లి ఫ్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, కందికట్ల రాజేశం, రావు సుగ్రీవరావు, ఎలుక రాజు యాదవ్, ఉప సర్పంచ్ క్రాంతికుమార్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మరియు ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, జంగ మహేందర్ యాదవ్, బెద్దల ప్రవీణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, గాజుల విజయ్, బీజేపీ నాయకులు కొమ్ము రాంబాబు యాదవ్, మామిడిపెల్లి ప్రసాద్, గోపినవేని గంగాచలం యాదవ్, తిరుమల ప్రమోద్ గౌడ్, మంచికట్ల రవి, దుర్గం రమేష్, బుద్దే బాపు, కుశనపల్లి నరేష్, దర్శనాల మహేందర్, మామిడిపల్లి రమేష్, దాసరి మల్లేశం, గ్రామ శివాజీ విగ్రహ నిర్మాణ సమితి అధ్యక్షుడు రావు హనుమంతరావు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మెట్‌పల్లిలో వార్డు సభ నిర్వహణ

**కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ మైలారపు లింబాద్రి కమిషనర్ శ్రీనివాస్ గౌడ్**



మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 04-06-2026 నుండి 10-06-2026 వరకు వార్డు సభలు నిర్వహించవలసినదిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినారు. ఇట్టి వార్డు సభ నిర్వహణలో భాగంగా ఈరోజు 8,9,10 మరియు 20 వార్డులకు సంబంధించిన వార్డు సభను కళానగర్ గణపతి షెడ్డు యందు నిర్వహించడం జరిగినది. ఇట్టి వార్డు సభలలో ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు సంబంధించి, అలాగే మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీ చేపట్టే పనుల గురించి పారిశుద్ధ్య పనులు మురికి కాలువల పూడికతీత మరియు శు భ్రపరచడం, రోడ్లు మరియు వీధి దీపాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటర్ నమోదు కార్యక్రమం, త్రాగునీటి సరఫరా, వర్షాకాలంలో తీసుకొనవలసిన ముందు జాగ్రత్త చర్యలు, మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ, వీటన్నింటి పైన ప్రజల భాగస్వామ్యంతో వార్డు అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను చైతన్య పరుస్తూ అన్ని వార్డులను అభివృద్ధి చేసుకోవాలని చైర్పర్సన్ మైలారపు లింబాద్రి మరియు వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్. శ్రీనివాస్ గౌడ్ తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి , వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ , డి. శ్రీనివాస్ గౌడ్ , కౌన్సిలర్ నునుగొండ నరేష్, నాయకులు బొడ్ల నాగేష్ డి. ఇ. నాగేశ్వర్ రావు ఎ/ఇ సానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్ రాజ్ కుమార్ , ముజీబ్ ఆర్పీలు, మహిళలు ప్రజా ప్రతినిధులు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తాకు తృటిలో తప్పిన ప్రమాదం

### బస్వాపూర్ వద్ద కారును ఢీకొట్టిన లారీ



**భిక్కనూరు జూన్ 06 (జనంసాక్షి):** నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తకు తృటిలో తప్పిన ఒక పెద్దప్రమాదం తప్పింది, శనివారం ఆయన ప్రయాణిస్తున్న కారును వెనుక నుండి వచ్చిన ఒక లారీ బలంగా ఢీకొట్టింది, ఈఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, ఘటన వివరాలలోకి వెళ్తే స్థానికుల వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారి పై చోటు చేసుకుంది, మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్త హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపు తనకారులో వెళ్తున్నారు,ఈక్రమంలో భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామ శివారుకు చేరుకోగానే వెనుక నుండి అతివేగంగా వచ్చిన ఒక లారీ ఆయన ప్రయాణిస్తున్న కారును బలంగా ఢీకొట్టింది, ఈప్రమాద తీవ్రతకు కారు కొంతమేర దెబ్బతిన్నప్పటికీ అదృష్టవశాత్తు కారులో ఉన్న మాజీ ఎమ్మెల్యే తో పాటు ఇతరులందరూ సురక్షితంగా బయటపడ్డారు, ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న భిక్కనూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు,ప్రమాదానికి కారణమైన లారీని,డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు,తమ ప్రియతమా నాయకుడికి ప్రమాదం జరిగిందానే విషయం తెలియగానే స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఘటన స్థలానికి చేరుకున్నారు,గణేష్ గుప్తను పరామర్శించి ఆయన క్షేమంగా ఉన్నారని నిర్ధారించుకున్నాక ఊపిరి పీల్చుకున్నారు, అనంతరం నాయకులు ఆయన కోసం ప్రత్యామ్నాయ ఏర్పట్లు చేసి వేరేకార్లో సురక్షితంగా నిజామాబాద్ కు పంపించి వేశారు,ఈప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భిక్కనూరు ఎస్సై డి.ఆంజనేయులు తెలిపారు.అనంతరం ఏవైపే ట్రాఫిక్ జామ్ కాకుండా ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ ఐ ఆంజనేయులు

**పిట్లం జూన్ 06 (జనంసాక్షి)**
పిట్లం మండల పరిధిలోని హస్నాపూర్ గ్రామంలో శనివారం రోజున సర్పంచ్ లావణ్య భాస్కర్ అధ్యక్షతనలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో తాగునీటి సమస్య, పారిశుద్ధ్య సమస్య, సీజనల్ వ్యాధులు డెంగ్యూ, టైఫాయిడ్, పలు అంశాలపై వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తల గురించి చర్చించడం జరిగింది. సభలో ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ... సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొద్దీ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా బిజినెస్ ఇన్వెస్ట్మెంట్, బ్యాంకు లావాదేవీలు, లోన్స్, ఆధార్ అప్డేట్, మొదలైన వాటి గురించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురి అయినప్పుడు వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.



## రామగుండం కమిషనరేట్‌లో డ్రగ్ కంట్రోల్ ప్రత్యేక బృందాల ఏర్పాటు

- ○ గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం..
- ○ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి,ఇతర మత్తు పదార్థాల రవాణా, సరఫరా,నిల్వ, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.
కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో సర్కిల్ వారీగా డ్రగ్ కంట్రోల్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కమిషనరేట్‌లో ఒక ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో రెండు యాంటీ నార్కోటిక్ బృందాలు పనిచేస్తుండగా, వాటికి అదనంగా సర్కిల్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల అక్రమ రవాణా మూలాలను గుర్తించడంతో పాటు, వాటి సరఫరా, వినియోగంపై మరింత కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రత్యేక బృందాలు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచార సేకరణ, అనుమానాస్పద వ్యక్తులు,ప్రాంతాలపై నిఘా నిర్వహించడంతో పాటు,సమాచార దాతల వ్యవస్థ (ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్),ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రత్యేక దాడులు నిర్వహిస్తాయని పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా, రవాణా,నిల్వ, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే రామగుండం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు సమాజ అభివృద్ధికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గుండా నాగరాజుకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఘన నివాళి



**మంథని, ( జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ గుండా నాగరాజుకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘన నివాళి అర్పించారు. నాగరాజు వర్ధంతి సందర్భంగా మంథని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన నాగరాజు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో నాగరాజు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సాధించిన తెలంగాణాలో నాగరాజు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## యువత ఆలోచించు.. ఆత్మహత్యలు పరిష్కారం కావు...

- ○ జీవితంలో ఎదురయ్యే ఓడుదుడుకులు,వైఫల్యాలు, ఒత్తిళ్లు తాత్కాలికమే..
- ○ ఆత్మహత్య చేసుకొని విలువైన జీవితాలను కోల్పోయి తల్లిదండ్రులకు క్షోభను మిగుల్చొద్దు...
- ○ యువతకు విజ్ఞప్తి చేసిన సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి..



**చిగురు మామిడి జూన్ 06 (జనంసాక్షి):** ఆత్మహత్యలు ఏ సమస్యకు పరిష్కారం కాదని,ప్రతి సమస్యకు పరిష్కారం ఉందని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి యువతను కోరారు.శనివారం సుందరగిరి గ్రామానికి చెందిన యువకుడు విష్ణు(30) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటనపై సర్పంచ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మహత్యలు పరిష్కారం కాదని యువత ఆలోచించాలని, జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులు, వైఫల్యాలు,ఒత్తిళ్లు తాత్కాలికం మాత్రమేనని వారు గుర్తు చేశారు.సమస్యలకు పరిష్కారాలను కనుక్కోవాలే తప్ప ఇలా ఆత్మహత్యల వైపు నిర్ణయాలు తీసుకోవద్దని అన్నారు.ఆత్మహత్య చేసుకొని విలువైన జీవితాలను కోల్పోయి తల్లిదండ్రులకు క్షోభను మిగులుచొద్దని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

### సర్పంచ్ సుజాతశ్రవణ్ దేశాయ్



**పిట్లం జూన్ 06 (జనంసాక్షి)**
పిట్లం మండల పరిధి లోని కంభాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు డెంగ్యూ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యుద్ద ప్రతిపాదికపై అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్ తెలిపారు. వర్షాల వెంటనే సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య చర్యలు, అంటువ్యాధులు నివారణ, తాగునీటి సరఫరా, తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల పరిధిలో చేపట్టవలసిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం మరియు ప్రజా సమస్యలపై పరిష్కరానికి సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## ఆర్య క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



సదాశివనగర్ జూన్6 (జనంసాక్షి)
చత్రపతి శివాజీ పట్టాభిషేక మహోత్సవ సందర్భంగా శనివారం పదవ తరగతి, ఇంటర్లో 90% మార్కులు సాధించిన విద్యార్థులకు మరియు మెడిసిన్ ఇంజనీరింగ్ లో సీటు, వివిధ ఉద్యోగాలు సాధించిన వారికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. స్థానిక సంస్థలలో కామారెడ్డి జిల్లా పరిధిలో సర్పంచులు, ఉపసర్పంచ్లు, కౌన్సిలర్లుగా గెలుపొందిన వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి టి ఎస్ అధ్యక్షులు లోకోటి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని గత 12 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధిస్తూ వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. ముఖ్య అతిథులు ఆర్య క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ నీట్టు వెంకట్రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలంటే ఓపికతో చదివి లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. కామారెడ్డి పట్టణ ఆర్య క్షత్రియ అధ్యక్షులు బాలాజీ రావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులను గురువులను గౌరవించిన వారు మంచి లక్ష్యాలను ఎన్నుకొని వాటిని సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి టి ఎస్ ప్రధాన కార్యదర్శి మధు, కోశాధికారి కమలాకర్ రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు పడిగల రాజేశ్వరరావు , ఎంఈఓ నిట్టూరి ఆనంద్ రావు, అంబీర్ మనోహర్ రావు, కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు నిట్టూరి గంగాధర్ రావు, భోజన్న గారి వినోద రాజు పాటిల్, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో పలు వార్డులలో వార్డు సభలు

పెద్దపల్లి,జూన్ 06(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' చివరి దశలో భాగంగా శనివారం పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డులలో వార్డు సభలను ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలలో అధికారులు పలు కీలక సూచనలు చేశారు.

శిథిలావస్థ ఇండ్లను ఖాళీ చేయాలి – మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు వెంటనే వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కమిషనర్ సూచించారు. పట్టణంలో ఎవరూ కూడా రోడ్లపైన, డ్రైనేజీలలో చెత్త వేయకూడదని, దీనివల్ల నీరు నిలిచిపోయి ఇళ్లలోకి చేరుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ యాక్ట్ 2019 నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలి – ఆర్డీఓ గంగయ్య: పట్టణంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియకు ప్రజలందరూ పూర్తిగా సహకరించి, విజయవంతం చేయాలని ఆర్డీఓ గంగయ్య తెలిపారు. హెల్మెట్ తప్పనిసరి టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణాల్లో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ స్పష్టం సూచించారు. పంట మార్పిడి అవసరం–మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నాగార్జున : రానున్న కాలంలో ఎల్నినో ప్రభావంతో అనావృష్టి (కరవు) పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు సాంప్రదాయ పంటలకు భిన్నంగా పంట మార్పిడిశ్రీ విధానాన్ని అవలంబించాలని సూచించారు. ముఖ్యంగా పామ్ ఆయిల్ పంటల సాగును ప్రోత్సహించాలని కోరారు.

– సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలి –కేవీకే సైంటిస్ట్ భాస్కరరావు : కృషి విజ్ఞాన కేంద్ర సైంటిస్ట్ భాస్కరరావు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని, అలాగే లాభసాటి కూరగాయల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు, పెంజర్ల



రాకేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు, నాంసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా చూస్తామని అన్నారు, తోట ఫణీంద్ర భూపతి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తోడ్పడుతామని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టాలని ప్రజలు శుభ్రత పాటించాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అలాగే బాలికల్లో ఎచ్ పి వి వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,కౌన్సిలర్లు రాకేష్, శ్రీనివాస్, ఫణీంద్ర భూపతి,సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ఐ లక్ష్మణరావు, మున్సిపల్ ఏఈ సతీష్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



# రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలి

**సుల్తానాబాద్,జూన్ 06(జనంసాక్షి) :**

రైతులు వర్షాభావాల దృష్ట్యా ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి పైడితల్లి సూచించారు. శనివారం మండలంలో భూసార పరిరక్షణే ధ్యేయంగా వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న ఖేతి బచావో భూసార పరిరక్షణ కార్యక్రమం లో భాగంగా మండలంలోని గర్రెపల్లి , కాట్నపల్లి, కందునూరుపల్లి, నారాయణపూర్, కొదురుపాక , దేవునిపల్లి గ్రామాల్లో గ్రామ సభలో రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ఆధారంగా వర్షభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన జొన్న, అలసంద, పెసర, మినుము, కంది వంటి పంటలు వేసుకోవాలని, నీటి వసతి ఉన్న దగ్గర వరిలో స్వల్పకాలిక రకాలైన కే ఎన్ ఎం 1638, జీ+హా– 1798, ఆర్



ఎన్ ఆర్ 15048, ఎం టి యు 1010, కే ఎన్ ఎం 118 రకాలను వేసుకోవాలని రైతులకు సూచించారు. భూసార పరిరక్షణ కొరకు మట్టి నమూనాను సేకరించి ఫలితాల ఆధారంగా సిఫారసు చేయబడిన ఎరువులు వాడాలని వరి కొయ్యకాలు కలబెట్టకుండా తిరిగి భూమిలో కలియ దున్నుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా ఏ ఈ ఓ లు రవితేజ, ప్రశాంత్, అనూష, పద్మ, ఆనందరావు లతోపాటు రైతులు పాల్గొన్నారు.



## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో టీటీడీ వారి నగర సంకీర్తన

సుల్తానాబాద్,జూన్ 06(జనంసాక్షి) :

సుల్తానాబాద్ మున్సిపల్, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో, రెండు నుంచి ఆరు వరకు నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా శనివారం,నగర సంగీత భక్తుల కోలాహలం తో ఘనంగా నిర్వహించారు. టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ పెద్దపల్లి జిల్లా ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ నెల రెండు మూడు నాలుగు తారీఖులలో అల్లంకి వైకుంఠం ప్రవచన కార్యక్రమం నిర్వహించామని, భజన కార్యక్రమాలు స్థానిక భవిత బృందం చే నిర్వహించినట్లు, తెలిపారు. శుక్రవారం లక్ష్మీ కుంకుమ పూజ కార్యక్రమం వల్ల కొండ మఠం మహేష్ పూజా కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆలయ చైర్మన్ మారుతి వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు రామ్మూర్తి అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ పవిత్ర బంధం స్థానిక మహిళలచే నగర సంకీర్తన భక్తుల కోలహాలంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ శాలువాలతో సత్కరించారు. అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని టిటిడి ద్వారా ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల అధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి కి,దేవాలయ భక్త బృందం తరపున చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. మీరంతా ఉత్సాహంగా ఇలాంటి,కార్యక్రమాన్ని నిర్వహించుకుంటే పెద్దపల్లి జిల్లా ధర్మచార్యులుగా మీకు అనేక కార్యక్రమాలు అందిస్తామని చంద్రశేఖర్ తెలిపారు.

## టిఆర్ఎస్ జండా గద్దెను పరిశీలించిన సలేంద్ర కొమురయ్య యాదవ్

**సుల్తానాబాద్,జూన్ 06(జనంసాక్షి) :**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ బస్ స్టాప్ వద్ద తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు, మే 20 నుండి జూన్ 20 వరకు జెండా పండుగ నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్మాణం అవుతున్న జెండా గద్దెను తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ శనివారం పరిశీలించారు. జెండా గద్దెల నిర్మాణంలో భాగంగా జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలు,గ్రామాలలో ఈ జెండా పండుగ సందర్భంగా జెండా గద్దెలను నిర్మిస్తామని సలేంద్ర కొమురయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్యాల కరుణాకర్, కలువల రవీందర్,బొంకూరి సుభాష్,కలవల ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందజేస్తాం


## - మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్,జూన్ 06(జనంసాక్షి) : ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలందరికీ గడప గడపకు అందజేస్తామని మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 9వ వార్డు నుండి 10, 11 ,12, వార్డులకు సంబంధించిన సమావేశం జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను నాలుగు వార్డుల చొప్పున ఏర్పాటు చేసి ప్రజల నుండి వివిధ రకాల అభ్యంతరాలను సమస్యలను స్వీకరించి పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిరుపేదలకు అందించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యమని బిరుదు రాధాకృష్ణ తెలిపారురానున్న రోజులలో చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని బిరుదు రాధాకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, కౌన్సిలర్లు తొర్రి కొండ ప్రభాకర్, వర ప్రదీప్,బాకం సాయికిరణ్,గాజుల రాజమల్లు,కల్వాల శంకరమ్మ,అమీర్ శెట్టి శ్రావణి రాకేష్,గాదాసు మంజుల రవీందర్ తో పాటు మెప్మా సిబ్బంది వివిధ వార్డుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన తిప్పారపు అశ్విత్

**ఎలిగేడు,జూన్ 06 (జనంసాక్షి) :**



మండలం లోని సుల్తానాపూర్ గ్రామంలోని జడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న తిప్పారపు అశ్విత్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపిక అయినట్లుం ఎం ఈ వో అనసూరి నరేంద్రచారి తెలిపారు. ఈ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థికి ఒక సంవత్సరానికి 12000/– వేల రూపాయల చొప్పున స్కాలర్ షిప్ వస్తుందన్నారు. 9 వ, తరగతి నుండి 12 వ,తరగతి వరకు నాలుగు సంవత్సరాల పాటు ఈ ఆర్థిక సహాయం అందుతుందని,ఈ పథకం ముఖ్యంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ,ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసమే ఈ పథకం రూపొందించబడింది అని ఎం ఈ వో తెలిపారు. ఈ పథకానికి తిప్పారపు అశ్విత్ ఎంపిక పట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాలు ఎం ఈ వో నరేంద్ర చారి,ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచ్ బాపయ్య,ఉప సర్పంచ్ రమేష్ రావు,తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.